## తెలంగాణ ప్రభుత్వం ఆసరా పథకం – 2014 Nov 08 (కొత్తూరు - రంగారెడ్డి జిల్లా)

తెలంగాణ ఆసరా పింఛను పథకం, వృద్ధుల, వికలాంగులకు ఇవ్వవలసిన పింఛను కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పథకం ఇది. ఈ పథకం ద్వారా తెలంగాణలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడి కార్మికులు, హెచ్.ఐ.వి. – ఎయిడ్స్ ఉన్నవారు లబ్ధి పొందుతున్నారు. దేశంలోనే బీడి కార్మికులకు ఆసరా పింఛను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

పింఛన్లను పెంచుతామని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 2014 ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఆమేరకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వృద్ధులు, వితంతువుల పింఛన్లను రూ.200 నుంచి రూ. 1000, వికలాంగులకు రూ.500 నుంచి 1500 రూపాయలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు ప్రకటించారు.

రెండవ సారి ఎన్నికల తరుణం లో మరోసారి పింఛన్లను పెంచుతామని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ డిసెంబర్, 2018 ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఆమేరకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వృద్ధులు, వితంతువుల పింఛన్లను రూ.1,000 నుంచి రూ. 2,016, వికలాంగులకు రూ.1,500 నుంచి 3,016 రూపాయలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు ప్రకటించారు. ఈ పెరిగిన పింఛన్లు 2019, ఏప్రిల్ 1 నుండి ఇవ్వబడుతున్నాయి.

| నెం | పెన్షన్ రకం | పెన్షన్ రూపాయలు | లబ్ధిదారుల సంఖ్య | అత్యధికం గల జిల్లా | అత్యల్పం గల జిల్లా |
|---|---|---|---|---|---|
| 1 | వితంతువులు | 2016 | 14,47,107 | హైదరాబాద్ | ములుగు |
| 2 | వృద్ధులు | 2016 | 12,36,502 | నల్గొండ | ములుగు |
| 3 | వికలాంగులు | 3016 | 4,90,630 | నల్గొండ | ములుగు |
| 4 | బీడి కార్మికులు | 2016 | 4,22,246 | నిజామాబాద్ | ఖమ్మం |
| 5 | ఒంటరి మహిళలు | 2016 | 1,34,920 | నిజామాబాద్ | భూపాలపల్లి |
| 6 | కల్లు గీత కార్మికులు | 2016 | 62,766 | నల్గొండ | హైదరాబాద్ |
| 7 | చేనేత కార్మికులు | 2016 | 37,264 | రాజన్న-సిరిసిల్ల | హైదరాబాద్ |
| 8 | ఎచ్.ఐ.వి. రోగులు | 2016 | 33,198 | హైదరాబాద్ | జనగాం |
| 9 | బోదకాలు | 2016 | 16,289 | సూర్యాపేట | వనపర్తి |
| | మొత్తం | | 38,80,922 | | |

- Source : Telangana-Socio-Economic-Outlook-2022

- అత్యధిక పింఛన్ దారులు గల జిల్లా – నిజామాబాద్
- అత్యల్ప పింఛన్ దారులు గల జిల్లా – ములుగు
- 2022–23 బడ్జెటులో ఆసరా పింఛన్లకు 11,728 కోట్ల రూపాయలు కేటాయించబడింది.
- టోల్ ఫ్రీ నంబరు: 1800–200–1001

# District wise - Aasara Pensions (Number) – 2020-21

| S.No | District | Old Age | Widow | Disabled | Weavers | Toddy Tappers | HIV Patients | Filaria Patients | Beedi Workers | Single Women | Total |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Nizamabad | 55,511 | 70,983 | 19,434 | 202 | 1,063 | 1,615 | 402 | 96,299 | 10,046 | 2,55,555 |
| 2 | Jagtial | 52,261 | 41,783 | 17,574 | 2,221 | 3,527 | 603 | 1,787 | 89,409 | 4,610 | 2,13,775 |
| 3 | Hyderabad | 58,391 | 98,874 | 28,598 | 6 | 0 | 9,901 | 37 | 54 | 9,192 | 2,05,053 |
| 4 | Nalgonda | 60,337 | 75,091 | 30,306 | 2,904 | 7,489 | 1,774 | 771 | 0 | 7,315 | 1,85,987 |
| 5 | Siddipet | 57,133 | 54,684 | 15,369 | 2,461 | 3,063 | 878 | 2,656 | 44,295 | 3,445 | 1,83,984 |
| 6 | Rangareddy | 57,281 | 78,082 | 26,807 | 773 | 2,079 | 0 | 43 | 16 | 5,993 | 1,71,074 |
| 7 | Khammam | 57,752 | 64,885 | 26,449 | 458 | 3,154 | 2,564 | 1,253 | 1 | 8,016 | 1,64,532 |
| 8 | Kamareddy | 44,810 | 49,213 | 18,382 | 643 | 716 | 1,225 | 529 | 37,025 | 4,447 | 1,56,990 |
| 9 | Sangareddy | 52,051 | 68,510 | 15,701 | 781 | 842 | 1,997 | 401 | 95 | 7,459 | 1,47,837 |
| 10 | Nirmal | 31,029 | 36,785 | 10,050 | 46 | 278 | 0 | 224 | 62,798 | 2,129 | 1,43,339 |
| 11 | Hanumakonda | 43,375 | 52,382 | 18,608 | 3,569 | 3,244 | 2,793 | 464 | 8,483 | 3,303 | 1,36,221 |
| 12 | Suryapet | 44,280 | 54,204 | 19,598 | 906 | 6,875 | 828 | 1,893 | 0 | 6,680 | 1,35,264 |
| 13 | Karimnagar | 45,647 | 34,242 | 21,043 | 2,787 | 3,706 | 2,252 | 575 | 9,378 | 3,301 | 1,22,931 |
| 14 | Rajanna Sircilla | 28,289 | 22,795 | 10,551 | 3,874 | 2,209 | 0 | 915 | 43,532 | 1,846 | 1,14,011 |
| 15 | Medak | 34,808 | 45,643 | 9,188 | 535 | 909 | 0 | 492 | 14,208 | 4,295 | 1,10,078 |
| 16 | Medchal-Malkajgiri | 30,630 | 52,601 | 20,286 | 146 | 417 | 0 | 129 | 169 | 5,276 | 1,09,654 |
| 17 | Bhadradri Kothagudem | 36,366 | 47,487 | 12,821 | 18 | 146 | 1,080 | 153 | 3 | 5,815 | 1,03,889 |
| 18 | Nagarkurnool | 42,844 | 42,421 | 13,191 | 245 | 740 | 0 | 12 | 23 | 3,721 | 1,03,197 |
| 19 | Vikarabad | 33,838 | 48,540 | 12,621 | 164 | 461 | 1,071 | 214 | 41 | 4,634 | 1,01,584 |
| 20 | Mahabubabad | 38,078 | 39,627 | 15,142 | 379 | 2,931 | 0 | 233 | 12 | 2,862 | 99,264 |
| 21 | Mahabubnagar | 30,470 | 42,235 | 13,334 | 504 | 636 | 2,114 | 53 | 1,793 | 4,315 | 95,454 |
| 22 | Yadadri Bhuvanagiri | 32,111 | 33,959 | 13,470 | 3,221 | 5,897 | 0 | 466 | 896 | 2,549 | 92,569 |
| 23 | Mancherial | 32,202 | 38,524 | 12,254 | 306 | 928 | 0 | 270 | 2,341 | 2,461 | 89,286 |
| 24 | Peddapalli | 30,933 | 29,609 | 13,117 | 767 | 2,229 | 1,187 | 364 | 694 | 2,424 | 81,324 |
| 25 | Narayanpet | 27,484 | 30,862 | 9,786 | 2,864 | 988 | 0 | 136 | 1,233 | 3,202 | 76,555 |
| 26 | Jangaon | 26,247 | 25,237 | 11,098 | 1,556 | 2,890 | 424 | 521 | 2,021 | 1,529 | 71,523 |
| 27 | Wanaparthy | 26,107 | 27,321 | 11,350 | 677 | 448 | 0 | 6 | 996 | 2,569 | 69,474 |
| 28 | Adilabad | 23,176 | 29,178 | 7,169 | 20 | 41 | 892 | 586 | 5,528 | 2,252 | 68,842 |
| 29 | Warangal | 26,202 | 25,127 | 9,988 | 633 | 2,462 | 0 | 156 | 636 | 1,896 | 67,100 |
| 30 | Jogulamba Gadwal | 22,467 | 28,228 | 10,987 | 2,054 | 387 | 0 | 0 | 53 | 2,078 | 66,254 |
| 31 | Jayashankar | 21,423 | 20,965 | 6,596 | 850 | 1,642 | 0 | 39 | 42 | 1,217 | 52,774 |
| 32 | Kumuram Bheem | 19,038 | 20,763 | 5,872 | 499 | 138 | 0 | 484 | 82 | 2,568 | 49,444 |
| 33 | Mulugu | 13,931 | 16,267 | 3,890 | 195 | 231 | 0 | 25 | 90 | 1,475 | 36,104 |
| | Total | 12,36,502 | 14,47,107 | 4,90,630 | 37,264 | 62,766 | 33,198 | 16,289 | 4,22,246 | 1,34,920 | 38,80,922 |

**పింఛను పథకానికి అర్హతలు :**

వృద్ధులు: ది. 01.04.2019 నుండి 57 సంవత్సరాలు ( ది. 31.03.2019 వరకు 65 సంవత్సరాలు) లేదా అంతకన్నా ఎక్కువ వయసున్న వృద్ధులు ఆసరా పింఛను పథకానికి అర్హులు. జనన ధ్రువీకరణ పత్రము లేదా ఆధార్ కార్డు లేదా వయస్సుని సూచించే ఏదైనా ఇతర పత్రములు ధరఖాస్తుకు అవసరమవుతాయి. పైన తెలిపిన పత్రాలు లేకపోతే గవర్నమెంటు అధికారి లబ్ధిదారుని పిల్లల వయస్సు, మనుమలు, మనుమరాళ్ళ వివాహ వయస్సు ఆధారంగా గుర్తించవచ్చు అలా గుర్తించలేని పరిస్థితిలో మెడికల్ బోర్డుకు సూచిస్తారు.

చేనేత కార్మికులు: 50 సంవత్సరాలు అంత కన్నా ఎక్కువ వయస్సు కలిగిన వారు అర్హులు.

వితంతువులు: 18 సంవత్సరాలు నిండినవారై, భర్త మరణ ధ్రువీకరణ పత్రము కలిగిన వారు అర్హులు. నిర్ధారణ సమయంలో భర్త మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా చూపించాలి. మరణ ధ్రువీకరణా పత్రం లేకపోతే జనన మరణ రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం మూడు నెలల్లో ధ్రువీకరణ పత్రం పొందాలి. లబ్ధిదారుని పునర్వివాహం విషయంలో విలేజి సెక్రెటరీలు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం సర్టిఫై చేయాలి.

కల్లు గీత కార్మికులు: 50 సంవత్సరాలు నిండినవారై ఉండాలి. లబ్ధిదారుడు కల్లు గీత కార్మికుల సహాయక సంఘంలో సభ్యత్వం పొంది ఉండాలి.

వికలాంగులు: వీరికి వయస్సుతో సంబంధం లేదు. కనీసం 40 శాతం వైకల్యం కలిగి ఉండాలి. వినికిడి లోపం ఉన్నవారైతే 51 శాతం వైకల్యం కలిగి ఉండాలి. వికలాంగులకు అందించే SADAREM సర్టిఫికెట్ లో 40 శాతం లేదా అంతకన్నా ఎక్కువ వైకల్యం ఉన్నవారు అర్హులు.

హెచ్.ఐ.వి – ఎయిడ్స్ ఉన్నవారు: యాంటీ రెట్రోవైరల్ థెరపీ చేయించుకుంటున్నవారు అర్హులు. వ్యాధిని నిర్ధారిస్తూ ఏదైనా ఆసుపత్రి యాజమాన్యం వారు అందించిన మెడికల్ సర్టిఫికెట్ నిర్ధారణ సమయంలో అవసరమవుతాయి.